# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



జనసముద్రం న్యూస్,డిసెంబర్ 12
చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు కు వినతి పత్రం అందజేశారు. పనికి తగిన వేతనం రావడం లేదని ఆశల కుటుంబాలు దయనీయ పరిస్థితులు ఉన్నాయన్నారు. కలిసివేతనం రూపాయలు 18000 ఇవ్వాలని వినతి లో పేర్కొన్నారు.

# మాదిగల్లారా ఏకంకండి

- ఈనెల 15న మాదిగ ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం
- బండ శ్రీనివాస్, తిప్పారపు సంపత్ పిలుపు



(జనసముద్రంన్యూస్ కరీంనగర్ ప్రతినిధి)హుజురాబాద్ : మాదిగ కులస్తులంతా ఏకం కావాలని, మన హక్కుల కోసం పోరాడాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,తిప్పారపు సంపత్ లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మాదిగల హక్కుల సాధనకై మాదిగలను ఏకతాటికి తీసుకు రావడానికి వివిధ రాజకీయ పార్టీలలో, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు,ప్రజా సంఘాలలో, కుల సంఘాలలో, పనిచేస్తున్న మాదిగలంతా ఏకం చేయడంలో భాగంగా ఈనెల 15న స్థానిక మధువని గార్డెన్ లో ఉదయం 10:30 రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అణచివేతకు గురై జీవితాలను వెల్లదిస్తున్న మాదిగలంతా ఏకమై తమ గొంతును వినిపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటాలతోనే మాదిగ జాతి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాదిగల హక్కులు కీలక అంశాలపై తీర్మానాలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, మాదిగ మేధావుల ఫోరం గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, ప్రజా సంఘల నాయకులు వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం వాటా పెంచినాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు 7600 కోట్లు విడుదల చేయాలి
- ఒక్కరోజు నిరాహార దీక్ష విజయవంతం చేయగలరు.
- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి వాటా పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు.

గురువారం రోజు హుజురాబాద్ లో స్థానిక బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని బీసీల హక్కుల కోసం అనేక పోరాటాలు చేస్తున్నామని, కామారెడ్డి డిక్లరేషన్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గతంలో 10 రోజుల ఆమరణ దీక్ష చేసిన తర్వాత కుల గణన చేపట్టారని, ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో 42% శాతానికి వాటా పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు 7600 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఫీజు బకాయిల విడుదల కోసం డిగ్రీ పిజీ ఇంటర్ కళాశాలలు రెండుసార్లు స్వచ్ఛందంగా 5-5 రోజులు ప్రకటించాయని రాష్ట్ర ప్రభుత్వం వారిని నమ్మబలికి ఫీజులు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు, ఫీజుల బకాయిలు చెల్లించకపోవడం వల్ల బడ్జెట్ విద్యాసంస్థలు మూతపడుతున్నాయని, విద్యాసంస్థల యజమానులు అప్పుల బాధలతో ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థలు బీసీలకు 42 శాతానికి వాటా పెంచాలని డిమాండ్ చేస్తూ, ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న సోమవారం రోజున హుజురాబాద్ లో ఒకరోజు నిరహర దీక్షను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుకమరి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సందేళ్ళ వెంకన్న, ఇప్పకాయల సాగర్, పెరుమండ్ల సదానందం గౌడ్, కట్ల రవి ముదిరాజు, కిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం"కప్-2024 మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్






చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 12
చౌటుప్పలపట్టణకేంద్రంలోనితంగడిపల్లిలోడా,ముస్కు మధుసూదన్ రెడ్డి కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలోసిఎం కప్-2024 మండల స్థాయి క్రీడోత్సవాల కార్యక్రమాలు ప్రారంభించారు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ.. .విద్యార్థి దశ నుండి క్రీడల్లో పాల్గొనడంతోటి విద్యార్థులకు మంచి నైపుణ్యతతో పాటు ఆరోగ్యం కుదుటపడనికి క్రీడోత్సవాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు క్రీడోత్సవాలలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సీఎం కప్పు అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది మున్సిపల్ మరియు మండల పరిధిలోని విద్యార్థులు అందరూ మండల స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో గెలుపొంది మీరు మీ సత్తా చాటాలని అన్నారు.విద్యార్థులకుభోజనసౌకర్యంమరియు జిల్లాస్థాయిలోకి వెళ్లడానికి బస్సు సౌకర్యం చైర్మన్ గారు కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కె.నరసింహా రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఎంఈఓ గురువా రావ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్స్ బండమీద మల్లేష్, ఆలె నాగరాజు,వివిధపాఠశాలఉపాధ్యాయులుపాల్గొన్నారు

# 2022-23 సంవత్సరానికి మహిళా ఫ్రెండ్లీ పంచాయతీ లలో ఉత్తమ పంచాయతీ గా ఎంపికైన చిల్లపల్లి గ్రామం

## రాష్ట్రపతి నుంచి ఎన్.పి.ఏ అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



జనసముద్రం న్యూస్ : డిసెంబర్13
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి జిల్లా , మంథని మండలం , చిల్లపల్లి గ్రామానికి వచ్చిన జాతీయ పంచాయతీ అవార్డు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తేదీ : 11 డిసెంబర్ 2024 బుధవారం రోజురాష్ట్రపతిద్రౌపదిముర్ముచేతులమీదుగాస్వీకరించారు.

బుధవారం ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధాన తో కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు.


2022-23 వ సంవత్సరంలో మహిళా ఫ్రెండ్లీ పంచాయతీలలో దేశంలోనే మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం జరిగింది.

గ్రామంలోని 6 సంవత్సరాల పిల్లలందరినీ ఐసిడిఎస్ లో రిజిస్టర్ చేయడం, గ్రామ సభలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం, స్వ శక్తి మహిళా సంఘాలకు రుణాలు అందడం, మాతా శిశు మరణాలు సున్నా కు తగ్గడం, బాలికల విద్య ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలు చేసినందుకు చిల్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామంగా ఎంపిక కావడం జరిగింది.

ఉత్తమ మహిళా ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైన చల్లపల్లి గ్రామానికి 75 లక్షల రూపాయల నగదు బహుమతి వచ్చిందని, ఈ నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో ఇదే రీతిలో మహిళల అభ్యున్నతి కొరకు గ్రామంలో పనులు జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డి.పి.ఓ .వీర బుచ్చయ్య , జడ్పీ సీఈవో నరేందర్, డి.ఆర్.డి.ఓ . రవీందర్ , డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి శేషా సూరి, డి.పి.ఎం రజాక్, పంచాయతీ కార్యదర్శి రాం కిషోర్,సంబంధితఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు జరిగిన 18 కలశాల మహా పడిపూజ




కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 12
మహోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి, నిజాంపేట్ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు మన్య అరుణ్ గురు స్వామి కరకమలములచే నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి 18 కళశాల మహా పడిపూజ మహోత్సవంలో కాకర్ల వీరన్న చౌదరి స్వామి గారి ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి నిన్న సూర్యస్తమాన (సాయంత్రం) పూజలో పాల్గొన్నారు,రాజేశ్వర్ రావు స్వామి కి వీరన్న చౌదరి స్వామి ఘన స్వాగతం పలికి పూజ అనంతరం సన్మానించారు, కోదాడ భాస్కర్ స్వామి భజనతో ఆ ప్రాంత ప్రజలు అంత స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణలో మునిగిపోయారు.

# ప్రజావాణి లో నిత్యం ఆర్టీసీకి సంబంధించిన సర్వీసు రిమూవల్ కేసుల పై స్పందించి త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 11
ఆర్టీసీ ఉద్యోగులలో సర్వీస్ నిమిత్తం వివిధ కేసుల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. లేబర్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ చైర్మన్ గా ,ఆర్టీసీ ఎండీ సజ్జనార్ , ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య సభ్యులుగా ఈ త్రిసభ్య కమిటీ పనిచేయనుంది. ఆర్టీసీలో ఉద్యోగుల్లో గతంలో సర్వీస్ రిమూవల్ కేసులు నమోదైన వాటిపై ఈ కమిటీ పరిశీలించనుంది. ఇప్పటికే ప్రజావాణి లో ఆర్టీసీ కి సంబందించిన సర్వీస్ రిముమల్ కేసుల విషయమై ఫిర్యాదులను ఈ త్రిసభ్య కమిటీ పిలిచి రివ్యూ చేయనుంది. త్రిసభ్య కమిటీ కేసులో ఉన్న మెరిట్స్ ను బట్టి ఆర్టీసీ యాజమాన్యానికి రికమెండ్ చేయనుంది..

# శిశు మరణాల సమీక్ష కమిటి సమావేశం



జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 12 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నందు గురువారం రోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా. అన్నా ప్రసన్న కుమారి అధ్యక్షతన శిశు మరణాల సమీక్ష కమిటి సమావేశం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ఇండియాలో 1000 సజీవ జననాలకు 25, తెలంగాణలో 23 కాగా మన జిల్లాలో 7 మంది శిశు మరణాలు జరుగుతున్నాయి అని అన్నారు. జిల్లాలో ఏప్రిల్ 2024 నుండి నవంబర్ 2024 వరకు జరిగిన శిశు మరణాలు 35 నమోదు కాగా వాటిలో 6 శిశు మరణాల కేసులను ఎంపిక చేసి వాటి పైన సమీక్ష నిర్వహించడమైనది. వీటిలో నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, బరువుతక్కువగా పుట్టిన పిల్లలు, జ్వరం వచ్చి ఫిట్స్ తో చనిపోయిన పిల్లలు, ఉమ్మ నీరు మింగడం వలన చనిపోయిన పిల్లలు, కొందరు పాలు పట్టిన తరువాత తల్లి సరిగా భుజం పైన వేసుకొని శిశువును చేతితో తట్టకపోవడం వల్లన పొలిమారి పాలు శ్వాస నాళంలోకి పోవడం వలన చనిపోయారు. తల్లికి బి.పి. పెరగడం వలన చనిపోయిన శిశువులు, కావున గర్భిణికి సరియైన పోషణ అందిస్తూ, మానసికంగా ఆనందంగా ఉంచి బి.పి పెరగకుండా చూసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించాలి అని, శిశువులలో ఏమైనా ప్రమాద చిహ్నాలను గుర్తించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళే విధంగా ప్రోత్సాహించాలని, భవిష్యత్తులో జిల్లాలో పిల్లల మరణాలు తగ్గాలని వైద్యాధికారులను, ఎ.ఎన్.ఎం.లను, ఆశాలను ఆదేశించారు.

ఈ సమావేశంలో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ (సిహెచ్ అండ్ ఐ), మాతా శిశు కేంద్రం నుండి డా. శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్, డా. టి. రవిందర్, పిడియాట్రిషియన్, డా. స్రవంతి, గైనాకాలజిస్ట్, శ్రీమతి వి. పద్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన కోలనూర్, ఎలిగేడ్, రాఘవాపూర్, గద్దలపల్లి మరియు గర్రెపల్లి ల వైద్యాధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# నిరాడరంబంగా టీ ఎస్ సి వి అధ్యక్షుడు నర్రి స్వామి కుమారుడి జన్మదిన వేడుకలు



చౌటుప్పల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 12
తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య యొక్క కార్యకర్తలు తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్చౌటుప్పల్కోర్టు ద్వారా అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి -పుష్పలత దంపతుల కుమారుడు నర్రి రుద్వేద్ మొట్టమొదటి జన్మదిన వేడుకలను నిరాడంబరంగా నిర్వహించారు ఈ మధ్య కాలంలోనే రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కుర్మ అమ్మగారు స్వర్గస్తులవడంతో మొదటి పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా నిర్వహించకుండా నిడారంపరంగా నిర్వహించారు అనేకమంది బంధువులు సామాజిక కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల మాజీ ఎంపీటీసీ సభ్యులు నర్రి భగవంతయ్య- క్రీస్తు శేషులు నర్రి పున్నమ్మ, నర్రి నర్సింహ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆది అందాలు ,జ్యోతి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముషం చంద్రశేఖర్, చర్లపల్లి కురుమ సంఘం డివిజన్ అధ్యక్షుడు తైదల మల్లేష్, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు మజ్జిగ కృష్ణ, అనిమల్ల శ్రీరామ్, నక్కరాజు అనేకమంది సామాజిక కార్యకర్తలు అందరూ పాల్గొని నర్రి రుద్వేద్ కి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు